


అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 18 జనవరి, 2025 | పేజీలు : 6

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా నల్లగొండ

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/ నల్లగొండ:** మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్లగొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అమ్మేవారిని, వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా జిల్లాను తీర్చి దిద్దేందుకు గాను మిషన్ పరివర్తన కింద ఇదివరకే అవగాహన కార్యక్రమాలను, చర్యలను తీసుకుంటున్నప్పటికీ మరోసారి అన్ని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఎవరైనా విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. రైతులు ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్లయితే గుర్తించి అలా గంజాయి పండించిన వారికి రైతు భరోసా వంటివి నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు .గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిఘా పెంచాలని, పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని ఎక్కడికక్కడే గంజాయిని అరికట్టాలని ఆమె సూచించారు. ఈ నెల 21 న మరోసారి అన్ని శాఖల అధికారులతో ప్రత్యేకించి జిల్లా విద్యాశాఖ అధికారి ,ఆర్సివోలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి పూర్తి కార్యాచరణతో హాజరుకావాలని ఆమె ఆదేశించారు. చిట్యాలలో న్యూ హోప్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్ డీ అడిక్షన్ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అలాంటి కేంద్రాన్ని నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని ఆమె జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణిని ఆదేశించారు.జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా మిషన్ పరివర్తన పేరు మీద ఇప్పటివరకు అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వంటివి విక్రయించే వారిపై ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, కేసులు నమోదు చేస్తున్నామని, దాడులు నిర్వహించడంతోపాటు, అవగాహన కార్యక్రమాలను సైతం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.నార్కోటిక్స్ కేంద్రం హైదరాబాద్ డిఎస్‌పి బిక్షపతిరావు, ఆర్డీవోలు వై. అశోక్ రెడ్డి ,రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎం హెచ్‌ఓ వేణుగోపాల్ రెడ్డి పోలీస్ అధికారులు, ఇతర అధికారులు హాజరయ్యారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన నాయకులు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు వి.శ్యామ్‌సుందర్‌రావు ఆధ్వర్యంలో పలు వురు నాయకులు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం కలిశారు. ఈసందర్భంగా వారు రామన్న పేట పట్టణంలో కేంద్రంలో ఆగాల్సిన నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ కాచిగూడ మిర్యా లగూడ డెమో రైళ్లను ఆపకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్య ను పరిష్కరిం చాలని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పందించి రామన్నపేటలో రైళ్లను ఆపేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా ఉపాధక్షుడు మండల వెంకన్న, నాయకులు తాటిపాముల శివకృష్ణ, బండ మధుకర్‌రెడ్డి, శంకర్, వెంకటేశం పాల్గొన్నారు.



## అవకతవకలు లేకుండా సర్వే: కలెక్టర్



**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : అవకతవకలు, పొరపాట్లు లేకుండా రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక జాబితాను తయారు చేయాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ప్యారారం గ్రామంలో సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని కలెక్టర్ హనుమంత రావు అన్నారు. ఎంత వ్యవసాయ భూమి ఉందని, దానిలో ఎంత మేరకు ఇల్లు, ప్లాట్లు చేయడం జరిగిందని ఆరా తీశారు. ఇందులో వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు వుంటారని, ఏమి వృత్తి చేస్తారు. ఇల్లు ఎవరి పేరు మీద ఉందని, ఏమి అయినా పొలం వుందా అని వివరాలు సేకరించారు. రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తహసీల్దార్, ఎంపీడీవో, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరివేత అంతే ముఖ్యం

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రైతులకు అందచేసే రైతు భరోసాలో అర్హులైన రైతులను ఎంపిక చేయడం ఎంత అవసరమో, రైతు భరోసాకు అనర్హులుగా ఉన్న వారిని గుర్తించడం కూడా అంతే అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి రైతు దగ్గర నుండి వివరాలు సేకరించారు. కలెక్టర్ రైతుతో మాట్లడుతూ ఎంత వ్యవసాయ భూమి ఉందని, దానిలో ఎంత మేరకు ఇల్లు, ప్లాట్లు చేయడం జరిగిందని ఆరా తీశారు. ఇందులో వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ భాయ్, అగ్రికల్చర్ జెస్సి, ఆర్ఐ జహంగీర్ పాల్గొన్నారు.



## అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని సిరిపురం గ్రామంలో జరుగుతున్న రేషన్‌కార్డు వెరిఫికేషన్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెరిఫికేషన్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ కె.గంగాధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. లబ్ధిదారుల పరిశీలనను వేగవంతంగా సరైన డేటాతో వెరిఫికేషన్‌ను పూర్తి చేయాలని తగు సూచనలు చేసి స్వయంగా లబ్ధిదారుల ఇండ్లు పరిశీలన చేశారు. వీరి వెంట ఎంపీడీవో యాకుబ్‌నాయక్, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీవో, ఏపీవో తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** గ్రామాభివృద్ధికి గ్రామస్తులంతా కలిసికట్టుగా సహకరించాలని జెడ్పి సీఈవో ఎన్.శోభారాణి తెలిపారు. భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సొంత నిధులతో యాదాద్రి జిల్లా సీఈఓ ఎన్.శోభారాణి, డిఆర్ డివో టి.నాగిరెడ్డి చేతుల మీదుగా గ్రామ పరిశుభ్రత కోసం గ్రామ ప్రజలకు 700 తడి, పొడి చెత్త బుట్టల పంపిణీ చేశారు. మండలంలోని ఈ గ్రామం చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తాజ్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

## 'మాతృదేవోభవ పితృదేవోభవా' సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మాతృదేవోభవ పితృదేవోభవా సేవా సంస్థ 2025 క్యాలెండర్‌ను సీఐ వెంకటేశ్వర్లు ఆవిష్కరించి మాట్లాడారు. సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. మున్ముందు కూడా సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా సంస్థ వ్యవస్థాపకులు కురుమేటి నవీన్‌కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సంస్థ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ ప్రధానంగా ఉచిత అంబులెన్స్ సర్వీస్, గ్రంథాలయం ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, నిరుపేదలకు సహాయం వంటి కార్యక్రమాలను చేపట్టామన్నారు. కార్యక్రమంలో సామాజిక సేవకులు నోముల యాదగిరి, శ్రీమన్, నడుగోటి గణేష్, మెడి రాజు, బోడ పవన్, కట్టా ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి:** పట్టణంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థాన అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ దోసపాటి ప్రసాద్ కోరారు. మన ఊరు మన గుడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవాలయ అభివృద్ధికై ముందుకు వచ్చి దాతలతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమ స్ఫూర్తితో ముందుకు వచ్చిన స్థానిక సన్షైన్ అవెన్యూ కాలని అధ్యక్షుడు కొప్పు రాము, స్వరూప దంపతులు తమ తల్లిదండ్రులు కొప్పు నర్సింహ, ఉత్తరమ్మల జ్ఞాపకార్థంగా రూ.12,500 విలువ చేసే అభిషేకం పాత్రను ఆలయ కమిటికి అందజేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి వారిని ఘనంగా శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి వెంకటాచారులు, ఆలయ డైరెక్టర్లు ఐతరాజు రమేష్, దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో పకడ్బందీగా సర్వే



**ప్రజాపక్షం/మోటకొండూరు:** ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సర్వేలో భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సంబంధించిన సర్వేలను అధికారులు క్షేత్రస్థాయిలో పగడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. ఆయన మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి సర్వే చేసిన గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని చామాపూర్, చందపల్లి గ్రామాలను సందర్శించి సర్వేలను ఆయన పరిశీలించారు. 16 తేదీ నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరా,సబ్ రిజిస్టర్ తాసిల్దార్ శాంతి లాల్, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, ఆర్ ఐ ఆసిఫ్, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, సర్వేయర్ శివకుమార్, మండల వ్యవసాయ అధికారిని రమాదేవి, ఏ ఈ ఓ లు సంధ్య, శివాని తదితరులు పాల్గొన్నారు.

## వర్మీకంపోస్ట్ తయారీపై అవగాహన



**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** మండలంలోని చౌటబావి గ్రామంలో వార్మి కాపోస్ట్ పై దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ క్లస్టర్ ఐ ఎన్ టీ ఎల్ 18 పియూ మేనేజర్ జొన్నల హరిష రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరికీ దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం క్రాప్ రెసిడు మేనేజ్మెంట్ గూర్చి తెలుపుతూ నేలలో కలియదున్నడం వల్ల కలిగే ఉపయోగాలను, బయోచ్చార్ చేయడం వలన వెలువడిన బొగ్గును పెంటతో కలిపి చల్లుకోవడం వలన కలిగే లాభాలు,నేల సాంద్రత గురించి వివరించారు. పత్తి కట్టెను మామూలుగా కాల్చినట్లయితే పర్యావరణం కాలుష్యం అవుతుందని,రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడినట్లయితే భూసారం పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా బయోడైవర్సిటీ జీవవైవిద్యాన్ని రక్షించిన వాళ్ళం అవుతామువర్మీ కంపోస్ట్ ప్రిపరేషన్ గురించి దానివలన నేల సారవంతంగా తయారవుతుంది అని తెలియజేశారు. బొటానికల్స్ లో భాగంగా , నీమ్‌ఆయిల్, పుడ్ స్ప్రే, అజ్ఞాస్త్రం, పచ్చే రొట్టె ఎరువుల గురించి ,వాటి ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం మహిళల సమానత్వం స్వేచ్ఛ సాధికారత గురించి చర్చించడం జరిగింది. రైతులందరికీ కో ఫార్మర్స్ కి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫీల్డు ఫసిలిటీర్ మామిడి నాగయ్య, జాగంటి శ్రీధర్ లు పాల్గొన్నారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య



**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** మండలం పరిధిలోని చెరువు గట్టు గుట్టపైన ఘాట్ రోడ్డులోని శివుని విగ్రహం వద్ద చెట్టుకు, గుర్తు తెలియని,మతిస్థిమితం లేని మహిళ ఉరి వేసుకుని చనిపోయినదని నార్కట్ పల్లి ఎస్ ఐ క్రాంతికుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే చెర్వుగట్టు గుట్టమీదకు వెళ్లే ఘాట్ రోడ్డు మార్గంలో గౌరీ సదన్ వద్ద సుమారు 40 సంవత్సరాలు గల మహిళ ఉరి వేసుకుని చనిపోయినదని గౌరీ సదన్ వద్ద విధులు నిర్వహిస్తున్న రూమ్స్ బుకింగ్ క్లర్క్ చీర నరేష్ దేవస్థానం పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని చూసి ఇట్టి విషయం చెరువు గట్టు దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి తేలుపుగా ఆమె చనిపోయినదని నిర్ధారించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు ఇంద్రసేనారెడ్డి ఫిర్యాదు చేయడంతో నార్కట్పల్లి ఎస్ఐ డి క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## నర్సయ్య యాదవ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** శ్రీ లింగమంతుల(పెద్దగట్టు)స్వామి ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పోలేబోయిన నర్సయ్య యాదవ్‌ను శుక్రవారం పబ్లిక్ క్లబ్ సభ్యులు రాచకొండ శ్రీనివాస్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జాతరైన పెద్దగట్టు జాతరకు లక్షలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా జాతరను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సీనియర్ నాయకులు కలకోట లక్ష్మ య్య, బిక్కుమళ్ళ కృష్ణ, పబ్బతి వేణుమాధవ్, గుండా శ్రీధర్, మిట్టపల్లి రమేష్, బిలిదే శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

## దైవజనుడిని కోల్పోయిన క్రైస్తవ సమాజం



**ప్రజాపక్షం/చివ్వెంల:** గొప్ప దైవజనుడైన ధరావత్ సక్రంను క్రైస్తవ సమాజం కొల్పోయిందని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషబ్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాండ్యనాయక్ తండాలో పాస్టర్ సక్రం నాయక్ ఆదరణ కూడికను నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చార్లెస్ హోం వ్యవస్థాపకులు బ్రదర్ డేవిడ్ రాజు, మం డల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయ క్, పాస్టర్లు లాకు రేణుక నాయక్, జాన్ ప్రకాష్, సుధాకర్ నాయక్, మార్కు, జాన్సన్, సందీప్, ముత్తయ్య, మోతిలాల్ నాయక్ పాల్గొన్నారు.

## నిక్షయ శివర్ శిబిరం



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండలంలోని ధర్మాపురం గ్రామంలో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక నిక్ష య శివర్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 60 సంవత్సరాలు పైబడిన వారికి షుగర్, టిబి వ్యాదిగ్రస్తులను గుర్తించి వారి నుండి కళ్లె(తేమడ) నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం కనెక్ట్ ల్యాప్‌కు పంపించారు.. 95 మందికి ఎక్స్ రే తీసినట్లు తెలిపారు. తేమడ పరీక్షల్లో క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెన్‌పహాడ్ ద్వారా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీశైలం, అధికారులు, సిబ్బంది బూతరాజు శ్రీనివాసులు, ఎల్ శశిరేఖ, సైదులు, ఝాన్సీ, వెంకటరమణ, రాజు, మనేమ్మ, సరిత, ప్రసాద్, మాధవ రెడ్డి, రజనీ, సుమలత, విజయ, రమణ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రైతు భరోసా సర్వే



**ప్రజాపక్షం/కోదాడ రూరల్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని దొరకుంట, యర్రవరం గ్రామాల్లో రెవిన్యూశాఖ, వ్యవసాయశాఖ, పంచాయతీ కార్యదర్శులు టీంలుగా ఏర్పడి రైతు భరోసా సర్వే నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు గ్రామాల్లో సర్వేలో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సర్వేలో సీనియర్ అసిస్టెంట్ శశిధర్, ఆర్ఐ రాజేష్, ఎఇవో మహేష్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది లింగయ్య, నాగార్జున పాల్గొన్నారు.



## వ్యవసాయేతర భూముల పరిశీలన

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండలంలోని అనంతారం, మామిడాల గ్రామాల్లో వ్యవసాయేతర భూములను శుక్రవారం సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ రావు పరిశీలించారు. రైతులు సాగు చేయని భూములను అధికారులు ప్రజలు అందించి నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ హరిప్రసాద్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, ఎఈఓ లక్ష్మీ చైతన్య, సర్వేయర్ అలెన్ జోసెఫ్ ఉన్నారు.

## వాహనాలు అతివేగంగా నడపొద్దు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వాహనదారులు అతివేగంగా నడపవద్దని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెంట్ ధరించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, రోడ్లపైకి వస్తే భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు కేసులు పునరావృతమైతే వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, వాహనదారులు ఉన్నారు.

## సోషల్ ఆడిట్‌కు రికార్డులు సిద్ధం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం 202324 సంవత్సరానికి సోషల్ ఆడిట్ ప్రారంభించనున్నందున రికార్డులు సిద్ధం చేయాలని ఎంపీడీవో ఎం.శేషగిరిశర్మ కోరారు. శుక్రవారం స్థానిక జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం కార్యాలయంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడ్ గవర్నెన్స్ రికార్డులు అప్‌డేట్ చేయాలని, ప్రతి గ్రామంలో ప్రతిరోజు కనీసం 25 మందికి ఉపాది హామి పనులు కల్పించాలని, ప్రతి గ్రామపంచాయతీ నర్సరీలో విత్తనాలు నాటించాలని కోరారు. జాబ్ కార్డులకు ఇంకా ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్‌లు అనుసంధానం చేయని వాటికి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి ఏపీడీ బాలకృష్ణ, ఏపీవో కళావతి, ఈసీ పురుషోత్తం, దుర్గం శ్రీనివాస్, బాలు, రాజేశ్వరి, రేణుక, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.




## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

**ప్రజాపక్షం/కోదాడ(నడిగూడెం):** యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలపై పోలీస్ కళాబృందాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం, ఓటిపి వివరాలను ఇతరులకు చెప్పవద్దని, తమ చరవాణికి వచ్చే బ్ల్యాటిక్‌లను అనుసరించి వ్యక్తిగత వివరాలను చెప్పవద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీకు ఫిర్యాదు చేయాలన్నారు. యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని చెప్పారు. సామాజిక మాధ్యమాలకు పటిష్టమైన పాస్వర్డ్‌ను పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ప్రతాప్, కళాబృందం ఇన్‌చార్జీ యల్లయ్య, గోపయ్య, నాగార్జున, గురులింగం, క్రిష్ణ, చారి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



**ప్రజాపక్షం/ మాడుగులపల్లి:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలనే లక్ష్యంతోనే గ్రామ గ్రామాన పర్యటిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే అందుతాయని, ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని చెప్పారు. గ్రామగ్రామాన విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ నాయకులు, విద్యావంతులతో ఓ కమిటీ ఏర్పాటు చేసి స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధిపై సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. మహా శివరాత్రి నుంచి సొంత నిధులతో ఈశ్వర బంధం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు కలాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసి ఆరు గ్యారెంటీల అభివృద్ధి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాడుగులపల్లి మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, బట్టు మాధవ రెడ్డి, మునగాల

## మాదిగల మహాగర్జన విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** ఈ నెల 19న హైదరాబాద్ నగరంలో జరిగే మాదిగల మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు రామాంజి సైదులు ప్రజలను కోరారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో మహాగర్జనకు సంభందించిన కరపత్రాలను ఆయన విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌సి వీర్గకరణ చేకుండా ఉద్యోగ నియామకాలు చేయకూడదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ అంబేద్కర్ 12లక్షల అభయ హస్తం పథకాన్ని అమలు చేయాలని, నిరుపేదలైన మాదిగ, మాదిగ ఉపకులాలకు ఇందిరమ్మ ఇండ్లను మొదటి ప్రాధాన్యతగా కేటాయించాలని, రాష్ట్రంలోని డప్పు, చెప్పు ఉత్పత్తి దారులకు నెలకు రూ. 4000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర శాఖ అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో జరిగే గర్జనకు మాదిగలు తరలి వచ్చి విజయవంతం చేయాలని సైదులు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ, నాయకులు అవురెండి సోములు, బరాల యాదగిరి, పొన్నాల రాంబాబు, నాగిళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సహజయోగ ధ్యాన విధానాన్ని అనుసరించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సులభమయిన,అత్యంత శక్తివంతమైన ధ్యానవిధానమే సహజయోగ ధ్యానమని సహజయోగ ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ అన్నారు., శుక్రవారం సహజయోగ ప్రచార రథం పట్టణంలో ప్రవేశించిన సందర్భంగా ఊరేగింపు నిర్వహించారు,.ఈసందర్భంగా గౌరీ కృష్ణ మాట్లాడుతూ ఈ ధ్యాన విధానాన్ని పరమ పూజ్యు శ్రీ మాతాజీ నిర్మలా దేవీ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఇలా చైతన్య రథాలతో సహజయోగ ధ్యాన విధానాన్ని ప్రజలకు పరిచయం చేస్తున్నామని అన్నారు.ఇది పూర్తిగా ఉచితమని అందరూ అనుసరించ వచ్చు అని సూచించారు.నల్లగొండ పట్టణ పరిసర గ్రామాల్లో 15 రోజులు ఈ చైతన్య రథంతో పర్యటించి సహజయోగ ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాంమోహన్ రావు, శ్రీనివాస రెడ్డి,వినయ్ కుమార్,మంగా రెడ్డి జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ సుధాకర్ రెడ్డి,సూర్యనారాయణ,ఇందిర,హైమావతి తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/మోటకొండూర్:** కాంగ్రెస్ తెలంగాణా రాష్ట్ర క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం వరంగల్ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) పుట్టిన రోజు వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, డీసీసీ జాయింట్ సెక్రెటరీ భాస్కరుని రఘునాథరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు అనంతల నవీన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, సేవాదళ్ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు భూమండ్ల బంగారి, మాజీ వార్డు సభ్యులు కాంబోజు, నాగరాజు కొల్లూరి మహేందర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు రమేష్ పాల్గొన్నారు.

## కట్ల కొండయ్య మృతికి సంతాపం



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండలంలోని అనంతారం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కట్ల నాగార్జున తండ్రి కట్ల కొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జీ వంటెద్దు నర్సింహ్మారెడ్డి కొండయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిట్టు నాగేశ్వర్ రావు, వంటెద్దు రాఘవరెడ్డి, మామిడి అంజయ్య, దంతాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మస్తాన్, మల్లారెడ్డి, నారాయణరెడ్డి ఉన్నారు.

## సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/మోతె:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవపురం, నామవరం గ్రామాల్లో ఆకస్మికంగా సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవపురంలోని సర్వే నెంబర్ 161లోని భూములను పరిశీలించారు. క్వారీ ఉన్న ప్రదేశంలో గతంలో రైతుబంధు వచ్చినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పుడు జరుగుతున్న సర్వేలో వ్యవసాయేతర భూములను పరిశీలించి వాటి పేర్ల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ఎంపిడిఓ ఆంజనేయులు, తహసీల్దార్ సంఘమిత్ర, ఆర్ఐ నిర్మల, ఎఈఓ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి మౌనిక ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆర్థికసాయం

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండలంలోని తొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జెర్రిపోతుల సుధాకర్ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ గ్రామానికి చేరుకొని సుధాకర్ పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షులు ఎలముల నాగరాజు, సుంకరి జనార్ధన్, లక్ష్మ య్య, యాదగిరి, కేశవులు ఉన్నారు.





## ప్రభుత్వ పథకాల సద్వినియోగం

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తిప్పర్తి మాజీ వైస్ ఎంపిపి పెండెం.అరుణారామకృష్ణ పేర్కొన్నారు.నల్లగొండ మండలం లో పెద్ద సూరారం గ్రామానికి చెందిన తంతెనపల్లి.నీరజ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైనచెక్‌ను శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలికి అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు మోహన్,రాజు, సుమంత్, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన బిజెపి నాయకులు



ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామం రహదారి అడుగడుగునా గుంతలు పడ డంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని శుక్రవారం బిజెపి నాయకులు వారి సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు చేపట్టారు. గత పది ఏళ్ల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం చౌదర్‌పల్లి గ్రామం నుండి కేకే తండా, చీకటిమామిడి వరకు రోడ్డు వేస్తానని మాట ఇచ్చి మాయమయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని మండిపడ్డారు. వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని మా సొంత డబ్బులతో రోడ్డు మరమ్మత్తులు చేపడుతున్నామని బీజేవైఎం నాయకులు గుర్రం ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నమ్ముండ్ల శీను, గుండెబోయిన మధు, నమ్ముల శీను, సతీష్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చాడ పంచాయతీ కార్యదర్శిపై దాడి

ప్రజాపక్షం/మోటకొండూర్: మోటకొండూర్ మండలం చాడ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పై చాడ పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని 5 గురు వ్యక్తులు దాడిచేసి గాయపరిచారు. చుట్టు ప్రక్కల బాటసారులు చూసి 108 అంబులెన్స్‌కు పోన్ చేయగా అంబులెన్స్ వచ్చి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్లు, ప్రాణాపాయం తప్పినట్లు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూరు ఎస్ఐ పాండు తెలిపారు. గాయపడిన కార్యదర్శి రాజశేఖర్‌ను పంచాయతీ కార్యదర్శులు, జిల్లా పంచాయతీ అధికారి సునంద పరామర్శించినట్లు సమాచారం.



# 'ఉచిత ఫ్రీజర్' అందజేత

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : కర్నె శివలీల జంగప్ప జ్ఞాపకార్థంగా మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ రూ.60 వేల విలువైన ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామానికి చెందిన శిరీష ఫౌండేషన్ నిర్వాహకులు చెర్క కిరణ్ కుమార్‌కి వితరణ చేశారు. ఫ్రీజర్ బాక్స్‌ను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులతో కలిసి గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా శిరీష ఫౌండేషన్ నిర్వాహకులు చెర్క కిరణ్ మాట్లాడుతూ మన గ్రామం కోసం ఏది అడిగినా అరక్షణం కూడా ఆలోచించకుండ సహాయం చేస్తారని అన్నారు. గ్రామంలో మరణించిన ప్రతి నిరుపేద కుటుంబానికి పరోక్షంగా రూ.5000 సహకరించినట్లేనని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రవి, శ్రీరాములు నర్సింహ్మ, పాశం కృష్ణ యాదవ్ గ్రామ



శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, గుండమల్ల సతీష్ కుమార్, ఉప్పల శ్రీను, ఎల్ల సత్తయ్య, రాసాల వేంకటేష్, చిలువేరు శంకర్,పేరా రమేష్, చిలువేరు వెంకులు, అబ్బనగోని వంశీ, బకారం శ్రీను, చింతకింది ఉషామ్మ, చిలువేరు శేఖర్, లింగస్వామి, పాత్రికేయులు సోమన బోయిన కృష్ణ కుమార్, శికిలమెట్ల ప్రభాకర్, చింతకింది సుధాకర్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు లబ్ధి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వలన నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు, వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన 41 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరు అయిన చెక్ లను శుక్రవారం పట్టణంలోని త న క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధీ పథకం నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని నిరుపేద ప్రజలకుకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు.

# వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: వాహనదారులందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని హుజూర్‌నగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఇందిరాసెంటర్‌లో ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి తెలియజేశారు. వాహనదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని లేని యెడల జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకొని బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం, అభ్యున్నతికి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అభినవ పూలే తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. తన దాతృత్వంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది పేద విద్యార్థుల విద్య కోసం, పేదల వైద్యం కోసం, ఇతరత్రా కార్యక్రమాలకు అన్నా అంటే నేనున్నానంటూ స్పందించి ఆర్థిక సహాయం అందించి ఎంతో మందిని దయార్ద్ర హృదయంతో ఆదుకున్న గొప్ప మహానుభావుడన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఆర్థికంగా మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గండిచెర్వు చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, పట్టణ కార్యదర్శి యలిజాల రమేష్, శ్రీరం గం, గడగొజు విజయ్ చారి, సాయి, అఖిల్ పాల్గొన్నారు.

## బహుమతుల ప్రదానం

ప్రజాపక్షం/చింతలపాలెం: సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి వాలీ బాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేసినట్లు నిర్వాహకులు మామిడి వెంకటేశ్వర్లు, సయ్యద్ బడేసాబ్ లు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్‌యూత్ మొదటి బహుమతి, రెండవ బహుమతి మల్లారెడ్డిగూడెం జట్టు, మూడవ బహుమతి శ్రీమతి సీతా మెమోరియల్ పాఠశాల జట్టు గెలుపొందినట్లు తెలిపారు.ఈ



కార్యక్రమంలో టోర్నమెంట్ వాటర్ దాత షేక్ అబ్దుల్ రహీం, ఖాజా, వీరాంజనేయులు, వెంకటేష్, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.



## వెల్మినేడులో ఉచిత కంటి పరీక్షలు

ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెల్మినేడు గ్రామంలోని డిసిఎం యజమానుల అసోషియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. ఎస్‌హెచ్ఎఎస్ఆర్ఎ(శాస్త్ర) ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన కంటి పరీక్షా శిబిరంలో సుమారు 150 మందికి పైగా కంటి పరీక్షలను చేయించుకున్నారు. కంటి శిబిరాన్ని ఏర్పాటు చేసిన వారిని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకటేశం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి, అసోషియేషన్ నాయకులు కాజా పాషా, గోలి గణేష్, అంతాల సత్యనారాయణ, అరూరి నర్సింహ్మ, అంతటి వెంకటేశం, మంకాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వొద్దు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: ఎట్టి పరిస్థితిలో అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వవద్దని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ మండల పరిధిలోని కొండమల్లేపల్లి, గుమ్మడవల్లి గ్రామాలలో నూతన రేషన్ కార్డుల జారీకై నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా ఆధారంగా దరఖాస్తూ దారుల ఆదాయం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ వివరాలు, తదితర విషయాలను పరిగణలోకి తీసుకొని అర్హులను రేషన్ కార్డులకు ఎంపిక చేసి, ఆ జాబితాను గ్రామ సభలో ఆమోదించి పంపించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హుల జాబితాను చదివి వినిపించి, ఆమోదం తీసుకొని పంపించాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, ఎంపిడివో బాలరాజురెడ్డి, తహశీల్దార్, రెవెన్యూ ఉన్నారు.

## కార్యకర్తలు సమావేశానికి తరలిరావాలి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: మాదిగ, మాదిగ ఉప కులాల ఎ,బి,సి,డి వర్గీకరణ పోరాటం కోసం హైదరాబాద్‌లో ఈనెల 19వ తేదిన మేడి పాపన్న ఆధ్వర్యంలో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశానికి టిజి ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు తరలిరావాలని టిజి ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు అన్నెపాక సంజీవ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగ, మాదిగ ఉప కులాల ఎ,బి,సి,డి చట్ట బద్ధమైన డిమాండ్ అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయం అని అన్నారు. ఈ సమావేశంలో టిజి ఎంఆర్‌పిఎస్ దేవరకొండ నియోజకవర్గ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రసాద్, సహదేవుడు, చిన్న యాదయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/పాల్వంచ :** తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని, వారిని ఆదుకుంటామని సీపీఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా అన్నారు. శుక్రవారం పాల్వంచ జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం కార్యాయలంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే కూనంనేని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హులైన ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సాబీర్ పాషాను ఉద్యమకారులు సన్మాంచారు. ఈ కార్యక్రమంలో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, సంఘం సభ్యులు ఉబ్బన శీను, ఆరవెల్లి పెద్దబాబు, ఎస్‌కె గౌస్, జయరాజు, మహమ్మద్ సద్దా, రాము, ఆసిఫ్, పాషా, నయీం, పఠాన్, సత్తార్, సందీప్, నివాస్, ఇబ్రహీం, ఇమ్రాన్, సోహెల్, అక్రమ్, అజ్మల్, అంజద్, చాంద్‌పాషాపాల్గొన్నారు.

# ఎస్‌ఎఫ్‌ఎస్ విద్యార్థులకు కలెక్టర్ అభినందన

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జాతీయస్థాయికి ఎంపికైన ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎస్‌వికెఎం పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఖమ్మం నగరంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాల విద్యార్థులు టి. సత్యసాయి, సిహెచ్ యశ్వంత్ లు ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ సబ్ థీమ్ విభాగంలో స్మార్ట్ కార్ అండ్ స్మార్ట్ కమ్యూనికేషన్ టైటిల్‌తో ప్రదర్శించిన ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు టి. సత్యసాయి, సిహెచ్ యశ్వంత్ లతో పాటు ప్రాజెక్టు గైడ్ టీచర్ కె. రోశయ్యలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. ఈనెల 21 నుంచి 25 వరకు పాండిచ్చేరిలో జరగనున్న సౌత్ ఇండియా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వారికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డిఈవో సోమశేఖర శర్మ, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రెవరెండ్



పాదర్ రాజారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ ప్రాజెక్టులను జాతీయ స్థాయిలో అందించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్‌ను నిర్మూలించడానికి భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు.

# సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

**-ఆన్లైన్ నమోదు ప్రక్రియ కూడ పూర్తి చేయాలి**
**-ఖమ్మం ఆర్డీవో నరసింహారావు**





**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** సంక్షేమ పథకాల పై చేపట్టిన సర్వే ను సకాలంలో పూర్తి చేయాలని ఖమ్మం ఆర్డీవో జీ.నరసింహారావు ఆదేశించారు. మండలం లోని గువ్వలగూడెం, మోటాపురం, రాజేశ్వరపురం గ్రామాలలో జరుగుతున్న సర్వే ను శుక్రవారం పరిశీలించారు. ఇంటింటా తిరిగి సర్వే తీరు ను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో పొలాల వద్దకు వెళ్లారు. అగ్రికల్చర్, నాన్ అగ్రికల్చర్ పొలాలను పరిశీలించారు. వీటిని ఎలా నమోదు చేస్తున్నారని సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. పలుగ్రామాలలో రేషన్ కార్డులు అర్హత ఉన్న వారికి కూడ రాలేదని..పలుమార్లు ధరఖాస్తులు చేసుకున్నామని ఆర్డీవో వద్ద సమస్య ను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే ను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే ను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే పూర్తి చేసిన అనంతరం వాటిని ఆన్లైన్ నమోదు ప్రక్రియ కూడ శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. సర్వే అనంతరం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వే ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె. మాణిక్య రావు ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, వ్యవసాయాధికారి యం.రాధ, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, బీ.రవి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలో అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. మండల ప్రధాన కేంద్రంలో 700మీటర్ల వరకు సెంట్రల్ లైటింగ్ రోడ్డు డివైడర్ నిర్మాణంలో భాగంగా సుమారు 5కోట్ల రూపాయలతో



గత బిఆర్ఎస్ ప్రభు త్వం ఉన్నప్పుడు మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కృషితో అన్నపురెడ్డిపల్లి ప్రధాన కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కొరకు నిధులను కేటాయించారు. ఎన్నికలు రావడం వలన పనులు ప్రారంభించలేకపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో శాసన సభ్యులు జారే ఆదినారాయణ శంకుస్థాపన చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఇదిలా ఉండగా గ్రామ ప్రజల్లో మాత్రం ఆందోళన మొదలైంది. సదరు కాంట్రాక్టర్ 50 అడుగుల విస్తీర్ణంతో మార్కింగ్ చేశారు. తర్వాత కొంత మంది వ్యాపారస్తులు గ్రామ ప్రజలు 5అడుగులు వద్దు 33 అడుగులు చాలు అని అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకోగా..ప్రస్తుతం 33 అడుగుల వద్ద సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. ఏది ఏమైనప్పటికీ కూడా గ్రామంలో భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని మరి కొంత మంది గ్రామస్తులు అధికారుల వద్దకు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి 33 అడుగులు వద్దు 50 అడుగులు రోడ్డు వేయాలంటూ దరఖాస్తులను సమర్పిస్తున్నారు. ఈ విధంగా ఉండటంతో అసలు రోడ్డు ఎంత వేస్తారు అనే సందిగ్ధతలో మండల ప్రధాన కేంద్రంలో ఉన్నటువంటి వ్యాపారస్తులు ప్రజలు గందరగోళంలో ఉండిపోయారు. ఏది ఏమైనాప్పటికీ భవిష్యత్ తరాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా...నియోజకవర్గంలో అన్ని మండలాలకు ఏ విధంగా ఇచ్చారో అదే విధంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో కూడా సెంట్రల్ లైటింగ్ పనులు చేయించాలని అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసి రోడ్డు డ్రైనేజీ సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వాసవి భవన్ అధ్యక్షుడుగా సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నిక



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక వాసవి భవన్ అధ్యక్షుడు గా మాటూరి సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం వాసవి భవన్ అధ్యక్ష పదవి కి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో మాటూరి సుబ్రహ్మణ్యం సింగిల్ నామినేషన్ వేయటంతో ఎన్నికల అధికారులు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారులు గెల్లా జగన్మోహన్ రావు, వంగవీటి నాగేశ్వరరావు, రేగూరి హనుమంతరావు, కొత్త రమేష్, దోసపాటి చంద్రశేఖర్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడారు... వాసవి భవన్ ఆధునీకీకరణ ను త్వరలోనే చేపడతామని పేర్కోన్నారు. తన పై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. అధ్యక్షుడు ను డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, యర్రా నాగేశ్వరరావు. దేవరశెట్టి లక్ష్మణావు, వెంకటరమణ గుప్తా గెలా వాసు సుబ్బయ్య ఈగ అనిల్, దోసపాటి అచ్యుత్ రామయ్య, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్‌గా రమేష్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ గా నేలకొండపల్లి కి చెందిన కనమర్లపూడి రమేష్ ను నియమించారు. అదే విధంగా పాలకవర్గ సభ్యులు గా మల్లయ్య, కోటేశ్వరీ, సత్యనారాయణ, రాంబాబు, పి.సత్యం లు శనివారం దేవాలయం లో ప్రమాణాస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమం కు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు, దేవాదాయ శాఖ అధికారులు హజరు కానున్నారు. కార్యక్రమం ను విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని చైర్మన్ రమేష్ కోరారు.

## అప్పుల బాధతో మామిడి మొక్కల వ్యాపారి ఆత్మహత్య

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని లోక్యాతండాకు చెందిన మామిడి మొక్కల వ్యాపారి వడిత్య నవీన్ కుమార్ (33) శుక్రవారం గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. వివరాలకు వస్తే కూసుమంచి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లోక్య తండాకు చెందిన వడిత్య నవీన్ కుమార్ వ్యవసాయం చేసుకుంటూ మామిడి మొక్కల వ్యాపారం ఇంకా కౌలు వ్యవసాయం చేసుకుంటూ భార్యాభర్తలు జీవిస్తున్నారు. మొక్కలు నిర్వాహన కొరకు తన భర్త అప్పులు చేసి ఉన్నాడని అప్పుల వాళ్ళు నిరంతరం ఫోన్ కాల్స్ చేయడంతో గత పది రోజుల క్రితం బయటికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాకుండా శుక్రవారం కౌలుకు తీసుకున్న చేనులో శవమై కనిపించినట్లు మృతుని భార్య వర్త్య స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృతుడు నవీన్ కుమార్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రా మాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సుమారు మూడు లక్షల సీఎంఆర్ చెక్కులను అందజేసినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవిందరెడ్డి, జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సీనియర్, నాయకులు భోజ్యానాయక్, నల్లమోతు రమణ, ఫజల్ బక్ష, సారేపల్లి శేఖర్, ఇమ్రాన్ అన్వర్ పాల్గొన్నారు.

## అతివేగం వద్దు.. నిదానమే ముద్దు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** అతివేగం వద్దని నిదానమే ముద్దని నిదానమే రక్షణ కలిగిస్తుందని వైరా అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ ఎన్ రవి చందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొణిజర్లలో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆటో డ్రయివర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు అతివేగంగా వాహనాలు నడపొద్దని అతివేగం ఎంతో ప్రమాదకరమని నిదానమే మనకు రక్షణ అని అన్నారు. ప్రతివాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్ కుమార్, ఆటో డ్రయిర్లు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడి మృతి

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఆటలో భాగంగా శుక్రవారం క్రికెట్ ఆట ఆడుతూ గుండెపోటుతో కుప్పకూలి నా అస్సాం విజయ్ (25) అనే యువకుడు అనంతరం అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన తోటి స్నేహితులు వెంటనే అతనిని ఖమ్మం తరలిస్తున్న మార్గం మధ్యలో మృతి చెందాడు. విజయ్ మృతితో మండల కేంద్రంలో విషాదఛాయలనుకున్నాయి. తమతోపాటు ఆట ఆడుతూ ఒకసారిగా కుప్పకూలి మృతి చెందిన యువకుడు తమ వెంట లేడని స్నేహితులు విలపించిన తీరు పలువురు నీ కంటనీరు పెట్టించింది.

## కార్మికులకు అండగా ఐఎన్‌టియుసి

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సమస్యల పరిష్కరమే దిశగా ఐఎన్టీయూసీ యూనియన్ ముందుంటుందని సత్తుపల్లి, కిష్టారం ఓసి ఫిట్ సెక్రటరీ గాజే బాలాజీ అన్నారు. శుక్రవారం కిష్టారం ఓసి ఉద్యోగులకు ఐఎన్టీయూసీ నూతన సంవత్సర క్యాలెండర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పమ్మి శ్రీనివాస్, అఫ్రోజ్, గుత్తుల నవీన్, గుడిపల్లి శ్రీనివాస్, కెడం కోటేశ్వర్, దేగల రాజు, ధనాల రాము, జితేందర్ రెడ్డి, వామనమూర్తి, చంద్రశేఖర్, బొలెద్దుల కుమారస్వామి, బొక్క శ్రీనివాస్, జొన్నలగడ్డ జాన్సన్, పిచ్చయ్య, బాలు, మంగరాజు, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

